## శివపురంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కొణతాల వరలక్ష్మి

**విశాలాంధ్ర - నర్సీపట్నం :** రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బలపరిచిన సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 27వ వార్డ్ ఇంచార్జ్, జిల్లా కమిటీ జాయింట్ సెక్రెటరీ,దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ కొణతాల వరలక్ష్మి పిలుపునిచ్చారు. వార్డులో ఆదివారం సాయంత్రం వంద మంది కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ కు మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. శివపురం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మళ్ళీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని,నర్సీపట్నం నియోజకవర్గం శాసనసభ్యునిగా ఉమా శంకర్ గణేష్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకొనే టిడిపి, సినిమాలకు రంగు పూసుకొని వచ్చే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేయలేని సంక్షేమ%శీ%, అభివృద్ధి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోనే సాధ్యపడుతుందని ఆమె అన్నారు. విద్యార్థులకు వసతి దీవెన, విద్య దీవెన, మహిళలకు వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసర, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు, వికలాంగులకు వైయస్సార్ పెన్షన్ అమలు జరగాలని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపేట వేస్తున్నారని ఈ సందర్భంగాప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ అన్న నాయకత్వం వర్ధిల్లాలని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా గణేష్ గెలవాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కావాలంటూ నినాదాలతో శివపురం పురవీధుల్లోర్యాలీ నిర్వహించారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివప్రసాద్, కొణతాల సత్తిబాబు, సత్యనారాయణ, వార్డు వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర - పెందుర్తి :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ 88 వ వార్డు సరవ గ్రామంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు . ఆ పార్టీ వార్డు ఇంచార్జ్ వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సంవత్సరం తాసుబల్లి ఫౌండేషన్ అధ్యక్షతన విశాఖ బ్లడ్ బ్యాంక్ పర్యవేక్షణలో శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రాజకీయం అంటే ఎలక్షన్లో ప్రజలను ఓట్లు అడగడమే కాదు సమాజానికి సేవ చేయాలి అనే అధ్యక్షులు స్ఫూర్తితో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులతో పాటు మహిళలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయడం హర్షించదగ్గ పరిణామం అని పేర్కొన్నారు. తెలుగుదేశం సీనియర్ నాయకురాలు గంతకోరు కాళీ మాధవరావు చేతుల మీదుగా దాసుపల్లి ఫౌండేషన్ భారత సేవా రత్న పుష్కార గ్రహీత వబ్బిన జనార్ధన శ్రీకాంత్ సన్మానించారు. కార్యక్రమంలో 94 వార్డ్ ఇంచార్జ్ పార్వతి, 95 వార్డ్ ఇంచార్జ్ కంచిపాటి మధు, జుత్తాడ శ్రీను, వైకుంఠ రావు, మెండా సతీష్, స్థానిక నాయకులు గళ్ళ శ్రీనివాస్,చందక చిన్నారావు, చందక గోవింద్, హరీష్, రాడి పెంట రావు, బొడ్డు నాయుడు, గవర శ్రీను, అశోక్, బొడ్డేపల్లి గోపి, కృష్ణ, ప్రవీణ్, నవీన్ మడకశివ, గోపి, స్థానిక టిడిపి నాయకులు గవర సత్తిబాబు, ఇల్లపు శ్రీను, అల్ల శ్రీకాంత్, గవర త్రిమూర్తులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే ఆదర్శ ప్రాయురాలు

**విశాలాంధ్ర - నర్సీపట్నం :** శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా "చదవడం మాకిష్టం " కార్యక్రమంను గ్రంథా లయాధి కారిణి పి.దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.సావిత్రి భాయ్ పూలే వర్ధంతిని జ్ఞాపకం చేసుకుంటూ, ఆమె జీవిత చరిత్రను విద్యా ర్థులకు వివరించడమైనది. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ప్రథమ ఉపాధ్యాయిని, రచయిత్రి, కుల మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి,1848 లో ఆడపిల్లలకు మొదటి పాఠశాలను నిర్మించి, మహిళా విద్యను అభివృద్ధి చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసారని వివరించారు.

## టీడీపీ కాంట్రాక్టర్ల వల్లే రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం

**విశాలాంధ్ర - పద్మనాభం :** పద్మనాభం మండలం రెడ్డిపల్లి పంచాయతీలో స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు సుమారు వంద సంవత్సరాల చరిత్ర కలిగిన రెడ్డిపల్లి రామాలయం పునః నిర్మాణం ప్రారంభించారు నిర్మాణానికి గ్రామస్తుల నుంచి నిధులు సుమారు 20 లక్షలు కాగా సిజిఎఫ్ నిధులు సుమారు కోటి రూపాయలు తో ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్త లోకానికి ఆదర్శ ప్రాయుడు అయినటువంటి శ్రీ రామచంద్రుని ఆలయం ప్రతి గ్రామంలో ఉండాలని ఆలయం ఉన్న ప్రతి గ్రామం సుభిక్షంతో ఉంటుందని అన్నారు. ఈ ఆలయ నిర్మాణం లో పాలుపంచుకున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు సుమారు 400 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్షం వాళ్ళు జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని నిందలు అభాండాలు వేస్తుందని, ప్రభుత్వ పనితీరిపైన అసత్య ప్రసారాలు చేస్తున్నారు అని అన్నారు. టిడిపి నుంచి కొంత మంది కాంట్రాక్టర్లు రోడ్డుల అభివృద్ధికి మరియు నూతన రోడ్ల నిర్మాణానికి కాంట్రాక్టులు పొంది పనులు మాత్రం నెమ్మదిగా చేస్తూ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చినట్లు చేస్తున్నారని దానిలో భాగంగానే సింహాచలం నుండి విజయనగరం కి వెళ్లే రోడ్డు రెడ్డిపల్లి వద్ద రోడ్డు విస్తరణ నెమ్మదించింది అని అలాగే రేవిడి నుంచి అయినాడ కి వెళ్లే రోడ్డు పనులు కూడా ఆ విధంగానే ఉన్నాయని వీళ్ళలో కొంతమంది కాంట్రాక్టర్లకు చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని అన్నారు. మన అందరి ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా ఎదుర్కోలేక పరోక్షంగా చంద్రబాబు నాయుడు చేస్తున్న కుట్ర అని, ఏది ఏమైనప్పటికీ గెలిచేది మన ప్రభుత్వమే అని అన్నారు.

## గిరిజన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి
### ఎంపీపీ అనూష దేవి

**విశాలాంధ్ర - చింతపల్లి :** ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజన చట్టాలను, హక్కులను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ రాంచీలో ఈ నెల 4, 5 తేదీల్లో పీసా చట్టానికి సంబంధించి నిర్వహించిన రెండో రీజనల్ కాన్ఫరెన్స్ కు జిల్లా నుంచి చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలతతో కలిసి తాను హాజరైనట్టు చెప్పారు. ఈ సందర్భంగా గిరిజనుల స్వయం సమృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణ ప్రారంభించాలని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ అధికారులను కోరినట్టు చెప్పారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారన్నారు. పీసా చట్టం గిరిజనులకు రక్షణ కవచంగా పేర్కొన్నారు. దీని ద్వారా గిరిజన ప్రాంత సంపదపై సర్వ హక్కులు ఆదివాసీలు కలిగి ఉంటారన్నారు. ఈ చట్టం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో సమర్థవంతంగా అమలు కావడం లేదని, అమలు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అదే క్రమంలో 1/70 చట్టాన్ని కూడా పక్కాగా అమలు చేయాలని కోరారు.

## బూతు కన్వీనర్లకు సిద్ధం కిట్లు పంపిణీ

**విశాలాంధ్ర - పాయకరావుపేట :** ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని బూత్ కన్వీనర్లు సైనికుల్లా పని చేయడానికి సిద్ధంగా ఉండాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు కోరారు. బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించి, సిద్ధం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, వంగలపూడి రామారావు, పిరాధి రాజు, పెంకె గోవింద్, తుమ్మలపల్లి సతీష్, కొంకిపూడి రామకృష్ణ, నెలపర్తి నాగరాజు, వేమగిరి లక్ష్మణరావు, కంచర్ల రాజబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎంట్రన్స్ పరీక్షలు

**విశాలాంధ్ర - నక్కపల్లి :** మండలంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎంట్రన్స్ పరీక్షలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సువర్ణ స్థానిక స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి ప్రవేశానికి సంబంధించి 80 సీట్లు 155 మంది హాజరయ్యారని. ఇంటర్ ప్రవేశానికి ఎంపీసీ 40 సీట్లకు బైపిసి 40 సీట్లకు 113 మంది హాజరయ్యారని అన్నారు.

## సింహాద్రినాధుని దర్శించుకున్న ప్రముఖులు

**విశాలాంధ్ర - గోపాలపట్నం :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారిని ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి పృద్వీరాజ్ ఐ.ఏ.ఎస్, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి ఐ.ఏ.ఎస్ దంపతులు, జివిఎంసి అడిషనల్ కమిషనర్ కెఎస్ విశ్వనాథం ఐఏఎస్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ పర్యవేక్షణ అధికారి రమణ స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభ ఆలింగనము చేసుకున్నారు. పిదప తమ తమ గోత్రనామాలతో ప్రత్యేక సంకల్పం చేయించారు. దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము చేయించి ర్యవేక్షణ అధికారి రమణ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సేవా గరిడి పాలకొలుపుకు రూ.10 వేలు ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - కే కోటపాడు :** ఈ మండలం గుల్లేపల్లి శ్రీ లక్ష్మి నరసింహస్వామి సేవా గరిడి పాలకొలుపు, అచ్చుపూత కార్యక్రమం నకు మాడుగుల నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాద రావు స్థానిక నాయకుల తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమానికి తన వంతుగా 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ తో పాటు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాళ్లపల్లి దేముడు, ఎంపీటీసీ కసిరెడ్డి దేముడు బాబు, రాళ్లపల్లి శ్రీరామమూర్తి, తంగేటి శ్రీను, కడుపుట్ల గంగరాజు,గొర్లి శంకరావు, డొంక రాము, ఎకోడూరు సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బందారు నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అష్టపదుల ఆలాపన....

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** డాక్టర్ మండపాక శారద ఆలపించిన అష్టపదులు సంగీత విద్యార్థులు, ఔత్సాహికులను ఆకట్టుకున్నాయి. నగరంలోని పౌరగ్రంథాలయంలో శని, ఆదివారాల్లో విమల కృష్ణ మ్యూజిక్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎయు సంగీత విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ మండపాక శారద ఉచిత సంగీత శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలు అష్టపదులు ఆమె శ్రావ్యంగా విన్పించారు. భారతీయ సంగీత చరిత్రలో ప్రప్రథమ సంస్కృత వాగ్గేయకారునిగా గ్రంథాలలో పేర్కొన్న 'గీత గోవింద' కావ్యకర్త జయదేవుడు రచనలు అష్టపదులపై అవగాహన కల్పించారు. రాధాకృష్ణుల గాథలు మధురభక్తి భావంతో సాగే ఈ రచనలు నృత్యప్రదర్శనలతో పాటు సంగీత కచేరీలలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉచిత సంగీత శిక్షణ దోహదపడుతుందని డాక్టర్ శారద అన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై టీడీపీ ప్రచారం

**విశాలాంధ్ర - పరవాడ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలపై జీవీఎంసీ 85వ వార్డు పరిధి గంజి పేటలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి పథకాల గురించి వివరించారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, నెలకు రూ. 3వేల నిరుద్యోగ భృతి, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం వంటి పథకాల గురుంచి వివరించారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే ఈ సూపర్ సిక్స్ పథకాలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అర్జున్, గ్రామ పెద్దలు బి.రమణ, గంజి రాజు, బూత్ ఇంచార్జ్ తురసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమలింగేశ్వర ఆలయంలో తెదేపా శ్రేణులు ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర - కే కోటపాడు :** టిడిపి జనసేన బిజెపి కూటమి ఏర్పడిన సంద ర్భంగా కె కోటపాడు మాజీ సర్పంచ్ డోకల నరసింహా మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు ముందుగా పూజలు నిర్వహించి తెలుగుదేశం కూటమి 175 స్థానాలకు 165 స్థానాల్లో విజయ డంకా మోగించే విధంగా ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోకల సన్యాసినాయుడు రొంగలి చిరంజీవి గండి బోయిన అప్పారావు రెడ్డి నూకరాజు బందారు ప్రవీణ్ బత్తుల త్రినాథ్ పైల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**విశాలాంధ్ర - గాజువాక :** తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అనుబంధ మైన తెలంగాణ ఏంజిల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉక్కు నగరం సెక్టార్ 8లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ ఉక్కు మా తెలంగాణ ఏంజిల్స్ తొలిసారిగా మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నామని అన్నారు. ఈ వేడుకలలో మహిళలు జి.లతా శ్రీ, బి.వసంత, ఎన్. జ్యోతి, జి.కవిత, ఏ.దేవకీ, లలిత, ఏ.సుజాత, తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, ఉపాధ్యక్షులు జి. మల్లేశం, కోశాధికారి ఎన్. నర్సింగ్ రావు, సహాయ కోశాధికారి ఏ. తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యావిధానంలో మార్పులు రావాలి
### అపూస్మా సమావేశాలలో గీతం అధ్యక్షుడు శ్రీ భరత్

**విశాలాంధ్ర - మధురవాడ :** యువతలో నైపుణ్యాలు పెరిగాలంటే ప్రాథమిక విద్యావిధానంలో గణనీయమైన మార్పులు అవసరమని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ( అపూస్మా) రాష్ట్ర స్థాయి టీచర్ ఎన్ రిచ్ మెంట్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల స్థాయి దాటి కళాశాలలకు వచ్చే యువతలో అధిక శాతం మందికి సరైన దిశా నిర్దేశం, భవిష్యత్తు పై స్పష్టత ఉండటం లేదన్నారు. ప్రాథమిక స్థాయి విద్యాభోధనలో బలమైన పునాదులు ఉంటే వారి జీవితంలో ఎదగడానికి కాణమవుతుందన్నారు. సాంకేతికంగా ప్రపంచం పురోభివృద్ధి సాధిస్తోందని ముఖ్యంగా కృత్రిమ మేధ, ఛాట్ జిపిటి వంటివి విద్యార్థులకు ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నాయని అభిప్రాయ పడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రాథమిక విద్యారంగంలో వస్తున్న మార్పులకు సిద్దంగా ప్రైవేటు విద్యాలయాలు మారినప్పుడే మనుగడ సాధ్యమన్నారు. అధ్యాపకులు తమను తాము సాంకేతికంగా తీర్చిదిద్దుకోవాలని ఇది ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య బోధించే వారివరకు ప్రతి ఒక్కరికి వర్తిస్తుందన్నారు. ప్రాథమిక విద్యను బోధించే పాఠశాలలకు గీతం మార్గదర్శిగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అపూస్మా రాష్ట్ర మార్గదర్శి ఎ.కృష్ణారెడ్డి, కోశాధికారి ఎమ్.వి.రావు విశిష్ఠ అతిధులుగా హాజరయ్యారు. అపూస్మా విశాఖ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎమ్.వి.వి.సత్యనారాయణ, జి.శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలలోని 60 కి పైగా వివిధ ప్రైవేటు కళాశాలలకు చెందిన 900 మందికి పైగా అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వత్తిడులు లేని విద్యాభోధన అనే అంశంపై నిపుణులు మళ్ళ రామునాయుడు, మళ్ళ వాణిశ్రీ ప్రసంగించారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి రూ.5 వేలు

**విశాలాంధ్ర - పాయకరావుపేట :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ అభయ హస్తం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 వేలు అందజేస్తారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలో ఇందిరమ్మ అభయహస్తం యాప్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగతా శ్రీనివాస్ పాల్గొని యాప్ ని లాంచ్ చేశారు. అనంతరం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే ఆంధ్రప్రదేశ్ కి పదేళ్ల ప్రత్యేక హోదా కల్పించేందుకు రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట, నక్కపల్లి మండల అధ్యక్షులు మోర్త సింహాచలం, ప్రగడ చక్రధర్ రావు, పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు సుంకర సూర్యవతి, ఎంకేఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీలు ప్లాంట్‌ను సేయిల్‌లో విలీనం చేయాలి : సిపిఐ డిమాండ్

**విశాలాంధ్ర - పెదగంట్యాడ :** విశాఖపట్నం స్టీలు ప్లాంట్ ప్రభుత్వ రంగం లో కొనసాగుతుందని బీజేపీ, టిడిపి, జనసేన ఉమ్మడి ప్రకటన చెయాలి గడిచిన వెయ్యి ఇరవై మూడు రోజులుగా స్టీలు ప్లాంట్ ప్రభుత్వ రంగం కొనసాగించాలి అనే డిమాండ్ తో ఉక్కుకార్మికులు దీక్షలు చేపట్టారని, 32 మంది అమర వీరుల బలి దానం, నిర్వాశితుల భూ త్యాగాలతో నిర్మించిన విశాఖ ఉక్కు కర్మాగారన్ని కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తు ఉక్కు పరిశ్రమ ను అన్ని విధాలుగా దివాళా తీసే పరిస్థితి కి తీసుకు వచ్చింది, రాష్ట్రము లో ఉన్న జగన్ ప్రభుత్వం ఉద్యమానికి ఆసరాగా ఉండవలిసింది పోయి బిజెపి ఆవలంభిస్తూన్న ప్రజా వ్యతిరేక విధానాలకు వంత పాడింది. వచ్చే నెల ఎన్నికల నేపథ్యంలో కేంద్రం లో ఉన్న బిజెపితో టిడిపి జనసేన పార్టీలు పొత్తులు కుదుర్చుకున్న సందర్భంగా ఆంధ్రుల ఆత్మ గౌరవం తో నిర్మించుకున్న విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని ప్రకటన చేయాలనీ సిపిఐ పార్టీ పెదగంట్యాడ కార్యదర్శి యేల్లేటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. 2017 జనవరి నుండి ఉక్కు కార్మికులకు వేతన ఒప్పందం పెండింగ్‌లో ఉందని, జీతాలు కు సైతం సమ్మెలు చేయవలసిన పరిస్థితి దాపూరించందని, ఒక వైపు 7 వేల మందికి పైగా నిర్వాశితులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఈ ఎన్నికలు సందర్భంగా ఉక్కు కార్మికులకు నిర్వశితులకు స్పూష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.

## ఎమ్మెల్యే చొరవతో నెరవేరిన శతాబ్ధల కల

**విశాలాంధ్ర - జి.మాడుగుల :** మండల కేంద్రంలో శాతద్భాలు కళా అలగం బ్రిడ్జి పాడేరు శాసనసభ్యురాలు శ్రీ మతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వలన నెరవేరిందని లువాసింగి ఎంపీటీసీ గబ్బాడ సన్యాసి దొర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వలు అభివృద్ధికి నిర్లక్ష్యంగా వ్యవరించడం వలన మా పెదలువ్వాసింగి పంచాయితిలో ఉన్నటువంటి 28 గ్రామాలు అభివృద్ధి చెందటానికి అలానే. ఉండి పోయాయని ఆయన అన్నారు. ఇప్పుడు మా లివై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి .అధికారంలోకి వచ్చిన వెంటనే మా ప్రియతమా నాయకురాలు లిపాడేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీ మతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లి ప్రత్యేక సోర్వతో మా పంచాయితీలో అలగం బ్రిడ్జి సుమారు కోటి తొంబై ఐదు లక్షలు రూపాయలుతో మంజూరు చేసి బ్రిడ్జి నిర్మించుకోవడం జరిగింది. అలాగే మా పంచాయితీలో అతిమారుమూల గ్రామాలకు రెండు కోట్లు నలభై లక్షల రూపాయలతో రోడ్లు సీసీ రోడ్లు నిర్మించుకోవడం జరిగింది.గతంలో ఏ ప్రభుత్వలు ఏ ఎమ్మెల్యే లు చెయ్యలేనటువంటి విదంగా ఈ రోజు మా వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా పంచాయితీలో అతి మారుమూల గ్రామాలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గడప గడపకు తిరిగి ప్రజలు మన్ననలు పొందిన ఏకేక నాయకురాలు లిపాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అని ఆయన ఈ సందర్భంగా.గుర్తు చేశారు మా పంచాయితీ అభివృద్ధి చెందటానికి కృషి చేసిన లిపాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మా పంచాయతీ ప్రజలంతా రుణపడి ఉంటామని ఆయన అన్నారు..

## సేవా శిబిరాలలో అవగాహన సదస్సు

**విశాలాంధ్ర - మల్కాపురం :** సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరాలలో ఆదివారం పలు అంశాలపై చైతన్య సదస్సులు నిర్వ హించడం జరిగింది. యూనిట్- 1 ఆధ్వర్యంలో క్రాంతి నగర్ లో జీవన నైపుణ్యాల పైన, యూనిట్ - 2 ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో నిర్వహిస్తున్న శిబిరంలో వినియోగ దారుల హక్కుల పైన, యూనిట్ - 3 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో యువజన సమస్యల పైన సదస్సులను నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరామమూర్తి, వినియోగదారుల సేవా సంఘం మల్కాపురం అధ్యక్షుడు శ్రీ మనోహర్, ప్రముఖ రచయిత శ్రీ కె.సత్తిరాజు, జితేంద్ర, భానోజి రావు తదితరులు శిబిరాలను సందర్శించి యువతను జాగృతపరిచారు. 12 మంది యువజన ప్రతినిధులు యువజన సమస్యలపై ప్రసంగించారు. అనంతరం ప్రతి శిబిరంలోను వక్తృత్వ, వాద - ప్రతివాద పోటీలను నిర్వహించారు.అంతకు ముందు శ్రీమతి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమెకు అంతా నివాళి అర్పించారు.మొత్తం కార్యక్రమాలను ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వై. అనసూయా దేవి , వి.అంజలి దేవి పర్యవేక్షించారు.

## తిమ్మాపురంలో రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర - యస్. రాయవరం :** మండలంలో తిమ్మాపురం గ్రామం లోని కుసుమ కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో పలువురు యువకులు రక్తం ఇచ్చారు. పలువురుని సత్కరించారు. ఈ కార్యక్రమంలోఫౌండేషన్ నిర్వహకులు సేనాపతి బాబురావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా మీ వైజాగ్ విజన్ : కదిరి జగన్నాథం

**విశాలాంధ్ర - భీమిలి :** మన ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రజలను, విశాఖ వాసులను మోసగిస్తున్న తీరుపై స్పందించారు. పరిపాలన రాజధానిలో ఇన్నాళ్లు పాలన మొదలు పెట్టడానికి ఏం అడ్డొచ్చింది? పరిపాలన రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్లుగా మోసం చేయడం మీ చేతకాని కమిట్మెంట్. ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నా చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాప్. ఆంధ్రుల తలమానికం వైజాగ్ స్టీల్ ను కేంద్రం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజన్. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్. గుట్టల్ని కొట్టడం, పోర్టులను అమ్మడం, భూములను మింగడం ఇదే విశాఖపై వైసీపీ విజన్. ఇప్పుడు ఎన్నికల ముందు 10 ఏళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు కాదా ?' అని వేదికగా పేర్కొన్నారు. ఉత్త రాంధ్ర వెనుకబాటు గురించి జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ వేసిన అంచనాలను మించి మరింత దుర్భర పరిస్థితి గడిచిన 10 సంవత్సరాల్లో నెలకొంది. అయితే వివిధ మార్గాల్లో విడతల వారీగా విశాఖ ప్రజలను మోసగించిన జగన్ మారో మారు విశాఖ విజన్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీయడంతో విశాఖ ప్రజలు 'రావద్దు జగన్ - మాకొద్దు జగన్' అని అంటున్నారు. విశాఖ నుండే పరి పాలన అంటూ మూడేళ్ల పాటు ప్రజలను అయోమయానికి గురి చేసిన జగన్ దసరాకి వస్తా, న్యూఇయర్ కి వస్తా, సంక్రాంతికి వస్తా అంటూ ఎన్నికల ముందు 'విశాఖ నుండే ప్రమాణం స్వీకారం' అని చెప్పడం విడ్డూరంగా ఉంది. ప్రమాణ స్వీకారం మాట అటుంచితే విశాఖ నుండే మీ పార్టీ పతనం ఆరంభం అవుతుంది, ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ రాజధాని వంకతో విశాఖలో గందర గోళానికి తెర తీయాలని జగన్ సిద్ధమయ్యారు. అయితే విశాఖ ప్రజలు తెలివైనవారు సరైన సమయంలో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. నిన్న మొన్నటి వరకూ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అని సుబ్బారెడ్డి తో అనిపించారు, ఆ మాటకు ప్రజల్లో స్పందన కరువవ్వడంతో మారోసారి విశాఖ విజన్ పేరుతో కొత్త డ్రామాకు నాంది పలికారు. విశాఖలో బిసిల సాధికారత పేరుతో మరో నాటకానికి కూడా జగన్ సిద్ధం అవుతుంది. జగన్ ప్రభుత్వానికి ముందు ప్రశాంత విశాఖగా పేరు తెచ్చుకున్న విశాఖ ఇప్పుడు, నిరుద్యోగుల కేంద్రంగా, భుకాబ్జాల కేంద్రంగా, మాదక ద్రవ్యాల అడ్డాగా, నేర కేంద్రంగా, రౌడీ రాజ్యంగా, అవినీతికి అడ్డాగా మారిపోయింది. వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా, రాజధాని పేరున వచ్చినా, బిసి అభ్యర్థులతో సాధికారత పేరున వచ్చినా విశాఖ ప్రజలు వైసీపీని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారు.

## ఆక్రమణలో ప్రభుత్వ స్థలం..విశాలాక్షీనగర్‌లో అపార్ట్‌మెంట్ నిర్మాణం
### స్పందనలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** విశాఖలో విలువైన ప్రభుత్వ స్థలాలకు రెక్కలొస్తున్నాయి. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. నగరానికి అత్యంత విలువైన విశాలాక్షి నగర్ ప్రాంతంలో కొండను ఆక్రమించి ఆర్ఆర్ కనస్ట్రక్షన్స్‌కు చెందిన జి. రమేష్ అనే వ్యక్తి విశాలాక్షీనగర్ రెవెన్యూ పరిధిలోని ఆరో వార్డు, సర్వే నంబర్ 156/10పీ, బీపి నంబర్ 1086/2077/బీ/జెడ్ 1/వీఏఆర్/2021పేరిట భవనం నిర్మిస్తున్నారు. 565 గజాల స్థలంలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి యథేచ్ఛగా భవనం నిర్మించేస్తున్నాడని, ఆర్ఆర్ డెవలెపర్ పేరిట ప్రభుత్వ స్థలంలో నిర్మాణం కొనసాగిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని గొట్టివాడ రమేష్ అనే వ్యక్తి నేరుగా జీవీఎంసీ కమిషనర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. అపార్ట్‌మెంట్ నిర్మితమవుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా బిల్డకు సహకరిస్తుందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణం వెనక భారీగా లక్షల్లో చేతులు మారాయని ఆరోపణ వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారులతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా ముడుపులు తీసుకోవడం వల్లనే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భారీ అపార్ట్మెంట్ నిర్మిస్తున్న అడ్డుకునే వారు లేరని స్థానికులు కూడా పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు.

## కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**విశాలాంధ్ర - పరవాడ :** మండలంలోని పెదముషిడివాడ పంచాయతీకి చెందిన జనసేన నాయకుడు కరణం నర్సింగరావు (కె.ఎన్.ఆర్) పుట్టినరోజు సందర్భంగా స్థానిక పారిశుద్ధ్య కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ముందుగా శనివారం రాత్రి కార్మికుల సమక్షంలో నర్సింగరావు పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నర్సింగరావు ఆర్థిక సాయంతో సమకూర్చిన నిత్యవసరాలను ఒక్కో కుటుంబానికి నెలకు సరిపడా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు



# డోనార్ కాటేజీ పథకం' మూలన పడిందా .....?

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్రలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వరహాలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం కోట్ల రూపాయలతో దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి రూపొందించిన దేవస్థానం మాస్టర్ ప్లాన్‌లో దాతలను భాగస్వాములను చేయాలన్న ఆలోచనే చేయకపోవడం శోచనీయం. దేవస్థానం తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడితే దశాబ్ది కాలమైనా నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతుందా? అన్నది అనుమానమే. ఏడాదికి సుమారుగా 10 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టుకోగల ఆర్థిక స్తోమత దేవస్థానానికి ఉందని చెబుతున్న అధికారులు ప్రాధాన్యత క్రమంలో పనులు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో దేవస్థానం దాతల సహకారాన్ని తీసుకోవడం ఎంతైనా అవసరం. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో దాతల భాగస్వామ్యంతో జరిగిన అభివృద్ధి పనులు అనేకం మనకు కనిపిస్తాయి. ప్రధానంగా సత్రాలు, కాటేజీలు (వసతులు ) నిర్మాణంలో దాతల భాగస్వామ్యం చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విషయంలో సింహాచలం దేవస్థానం వెనుక వరసలో ఉంటుందనడంలో సందేహం లేదు. దాతల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కాటేజీల నిర్మాణం చేపట్టాలని రెండు వేల ఎనిమిదో సంవత్సరంలో అప్పటి దేవాదాయ శాఖ కమిషనర్ సుందర కుమార్ ప్రతిపాదించారు. అదే సమయంలో దేవస్థానం ఇన్‌చార్జి ఈవో ( పూర్తి అదనపు బాధ్యతలు ) రామచంద్రమోహన్ ' డోనార్ స్కీమ్' పేరుతో ఒక పథకాన్ని రూపొందించారు. 400 చదరపు గజాల స్థలంలో ఒక్కొక్క కాటేజీ 25 లక్షల రూపాయల వ్యయంతో 40 కాటేజీలను నిర్మించాలని నిర్ణయించారు. ఆసక్తి గల దాతలు లక్ష రూపాయలు డిపాజిట్ (రిఫండ్) చేసి పేర్లు నమోదు చేసుకోవాలని, దేవస్థానం ప్రణాళిక ప్రకారం ఎవరికి కేటాయించిన స్థలంలో వారే స్వయంగా నిర్మాణం చేయించుకొని దేవస్థానానికి అప్పగించాల్సి ఉంటుందని, నిర్వహణ బాధ్యత మాత్రం దేవస్థానమే వహిస్తుందని, ఏడాదిలో 45 రోజులు దాతలకు ఉచితంగా కాటేజీ ఇవ్వడం జరుగుతుందని నిబంధనలు నిర్ణయించింది. ఈ మేరకు బ్రోచర్‌ని కూడా విడుదల చేసింది. రామచంద్రమోహన్‌ని సింహాచలం ఈవో అదనపు బాధ్యతల నుండి తప్పించడం కొత్తగా వచ్చిన ఈవోలు కాటేజీల పథకం పై దృష్టి పెట్టకపోవడం.. ఇంజినీరింగ్ అధికారులు ఆ ప్రస్తావనే తీసుకురాకపోవడం శాపంగా మారి ' డోనార్ కాటేజీ పథకం ' మూలన పడింది. దివ్యక్షేత్రం ప్రణాళిక తుది మెరుగులు దిద్దుకుంటున్న నేపథ్యంలో దేవస్థానం అధికారులు ' డోనార్ కాటేజీ స్కీమ్ 'కి మళ్ళీ జీవం పోసే దిశగా ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేవస్థానం ప్రకటనిస్తే ఆ సింహాద్రి నాథుని పిలుపుగా భావించి సాధారణ భక్తులు కూడా దాతల అవతారమెత్తి తమ శక్తి మేరకు అభివృద్ధిలో పాలు పంచుకుంటారనడంలో సందేహం లేదు.

# రూ. 50 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేసిన ఎమ్మెల్యే గణేష్

విశాలాంధ్ర - నర్సీపట్న : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.50 లక్షల చెక్కులను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెద్ద బొడ్డేపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం, మండలాలతోపాటు మున్సిపాలిటీకి చెందిన 50 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేసి ఆర్థిక చేయూతనందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నర్సీపట్నం నియోజకవర్గంలో అనేకమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, అప్పులు చేసి వైద్యం చేయించుకున్నవారు, దీర్ఘ రోగాలతో బాధపడుతున్న వారు, కుటుంబ పెద్ద మరణించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారు అనేక మంది ఈ ప్రయోజనం పొందారన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా రూ.5 కోట్లకు పైగా ఆర్థిక సాయం ముఖ్యమంత్రి అందించారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతోపాటు నాలుగు మండలాల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజలను కదిలించడం పట్రా ముత్యానికే సొంతం

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు మండలంలోని తుమ్మల గ్రామంలో స్వర్గీయ కామ్రేడ్ పట్రా ముత్యం స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళి కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముత్యం కుటుంబ సభ్యులు, గ్రామ పంచాయతీ స్థాయి శాఖ సభ్యులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు సీసం సురేష్, పల్లపు వెంకట్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో చింతూరు మండలంలో సిపిఎం పార్టీ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారని ఆదివాసీల సమస్యలపై నిత్యం పనిచేస్తూ ప్రజా నాయకుడిగా, కొమ్ము డాన్స్ కళాకారుడిగా ఈ ప్రాంత రాష్ట్రస్థాయి అధికారులలో మంచి గుర్తింపు వచ్చినటువంటి నాయకుడు అని అలాంటి నాయకుడు పై మావోయిస్టు పేరు పెట్టుకున్న నరహంతకులు హత్య చేసి ఏం సాధించారని ఈ సందర్భంగా అన్నారు. ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణాన్ని పటిష్ట పరుస్తూ ప్రజా సమస్యలపై కార్యకర్తలు పట్టుదలగా పనిచేస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే పట్రా ముత్యంకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రజా నాయకులు చని పోయిన ప్రజల గుండెల్లో ఉంటారని నర హంతకులు అడవుల్లో ఉంటారని అన్నారు, ఆదివాసీలో పేదల సమస్యలపై నిరంతరం పోరాడటమే కామ్రేడ్ ముత్యం కు నిజమైన నివాళి అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పట్రా రమేష్, పాపారావు, మొట్టుం రాజయ్య, సోడే లెనిన్, జయమ్మ, నాగేశ్వరరావు, కిష్టయ్య, పట్రా ముత్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలం వంతాల పంచాయతీ లోని కర్జపల్లి నుండి .ముగమగ్రి వరకు స్థానిక సర్పంచ్ జి పద్మ మట్టి రోడ్డు పని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్జపల్లి నుండి మూగమగ్రి వరకు రహదారి సౌకర్యం లేక. ఆయా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని ఆది దృష్టిలో పెట్టుకొని పంచాయతీ.15వ నిధులతో మట్టి రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరిగింది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో. వైస్ ప్రెసిడెంట్ తిరుపతమ్మ .సూపర్ ఎంపీటీసీ కృష్ణమూర్తి వార్డ్ నెంబర్లు చిన్న, భీమరాజు,సీతారాం వాలంటీర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దీక్ష

విశాలాంధ్ర - కూర్మనపాలెం : స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం జంక్షన్ లో నిరసన దీక్ష కార్యక్రమంలో హెచ్ఎంఎస్ యూనియన్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు ప్రధాన కార్యదర్శి జి గణపతి రెడ్డి కాంట్రాక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి సత్యారావు ఉరుకూటి అప్పారావు డి ఈశ్వరరావు ప్రభు కుమార్ జి రమణారెడ్డి గోవిందు రమణ రాజు తదితరులు పాల్గొన్నారు ప్రవేటీకరణను నిలిపివేసిలో కలపాలని తద్వారా నిర్వాసితులకు కార్మికులకు న్యాయం జరుగుతుందని ప్రైవేటీకరణ ఆగే వరకు ఎంతటి పోరాటానికైనా కార్మికులు వెనుకాడబోరని ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ అధ్యక్షులు దొమ్మేటప్పారావు మాట్లాడడం జరిగింది.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర - పరవాడ : భారతీయసంఘ సంస్కర్త, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వ వర్ధంతిని పరవాడ మండలం చినతాడిలో సీఐటీయు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి శ్రామిక మహిళా సాధికారిత అనేది ఆమెతోనే సాధ్యమైందన్నారు. తన భర్త పూలే తో కలిసి పూణే లో మొదటి మహిళా పాఠశాల ప్రారంభించారని తెలిపారు. ఆమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సావిత్రిబాయి పూలే త్యాగాలను ప్రభుత్వం గుర్తించి ఆమెకు భారతరత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శ్రామిక మహిళా సమన్వయ కమిటీ నాయకులు ఎస్. వెంకటలక్ష్మి, ఎస్.లక్ష్మి, రమణమ్మ, వరలక్ష్మి, పార్వతి, పద్మ, అప్పల నరసింహ పాల్గొన్నారు.

## 80 మందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - భీమిలి : టీడీపీ విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సేవా ట్రస్ట్, ఎంవివిఎస్ మూర్తి సేవా ట్రస్ట్ లు గీతం విద్యాసంస్థల అధినేత భరత్ సౌజన్యంతో గత నెలలో చిట్టివలస బంతాట మైదానంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో కంటి వైద్య పరీక్షలు జరిపిన వారికి కంటి అద్దములు ఉచితంగా 80 మందికి పంపిణీ చేయడం జరిగినది. ఈ పంపిణీ కార్యక్రమం కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో జరిగింది. ఈ సంద ర్భంగా పిట్ట సురేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైద్య పరంగా, విద్యాపరంగా లక్షలాది మందికి సేవలు అందించారని, నేటికీ క్యాన్సర్ కి అత్యుత్తమమైన సేవలు అందిస్తున్న ఉచిత సంస్థ ఇదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు ప్రెసిడెంట్ బడిగంటి నీలకంఠం, 1వ వార్డు నాయకులు సర్వ రామారావు, తాటిపూడి అప్పలరాజు, పిల్ల రాజేష్, తమ్మిన సూర్య ప్రకాష్, భీమవరపు ప్రకాష్, గిడుతూరి శ్రీనివాసరావు, అడ్డగర్ల రవి,రెండవ వార్డ్ నాయకులు పిట్ట వెంకట్రావు, జోగ సన్యాసిరావు, చేట్ల రమణ పాల్గొన్నారు.

## ఆదివారం నుంచి అమ్మ వారి దర్శనాలు పునః ప్రారంభం

విశాలాంధ్ర - దేవీపట్నం : గండాల నుంచి గట్టేక్కించే గ్రామ దేవతగా,కోరిన కోర్కెలు తీర్చే కొండ దేవతగా, గొందూరు వారి ఆడపడచు గా పేరొంది,చుట్టు ప్రక్కల గ్రామాల నుంచే కాక రాష్ట్ర వ్యాప్తంగా భక్తుల మన్ననలు అందుకుంటున్న గ్రామ దేవత పవిత్ర గోదావరి నదీ తీరాన కొలువై ఉన్న మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మ వారి ఆలయం ఆదివారం నుంచి భక్తులు దర్శనానికి సిద్ధమైంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లో బ్యాక్ వాటర్ తో సుమారు నాలుగైదు నెలలు పాటు పూర్తిగా నీటమునిగిన అమ్మ వారి ఆలయం భక్తుల దర్శనానికి పూర్తిగా దూరమైంది. ఆలయం వద్ద బ్యాక్ వాటర్ తగ్గి ఆలయం బయట పడటంతో ఆలయం సంప్రోక్షణతో తిరిగి పునః ప్రారంభం అయిందని ఆలయ కార్యనిర్వాహాధికారి తెలిపారు. ఆదివారం భక్తులు వచ్చి గోదావరిలో పుణ్య స్నానమాచరించి అమ్మవారికీ దూప దీప నైవేద్యంలు సమర్పించుకున్నారు. ఇంతవరకు నీటమునిగి ఉన్న ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పందుళ్ళు తాగునీరు స్నానగదులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## ఘనంగా నూక తాత సంబరం

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో రాజయ్యపేట గ్రామంలో ఆదివారం మత్స్యకార ఆరాధ్య దైవమైన నూకతాత సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రతి సంవత్సరం శివరాత్రి మరుసటి రోజు జరిగే అమావాస్య రోజున ఈ సంబరాన్ని నిర్వహిస్తారు. ఈ జాతరకు పూరి తదితర ప్రాంతాల నుంచి మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా భక్తులు పడుకుని వారిపై నుంచి నూకతాత ఘట్టాలను పట్టుకుని పూజారి నడిచి వెళ్లారు. ముందస్తు చర్యల్లో భాగంగా సిఐ విజయ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పేదలకు అన్యాయం చేస్తే ఉద్యమం తప్పదు : మాజీ ఎంపీ హర్ష కుమార్

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని కేశవరం గ్రామంలో సర్వేనెంబర్ 108/1-బి, 108 /1-సి లలోని 10 ఎకరాలు డీ పట్టా భూమిని డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ ఆక్రమించడాన్ని మాజీ ఎంపీ హర్ష కుమార్ తీవ్రంగా ఖండించారు. పేద దళితులకు చెందిన భూమిని కంపెనీ ఆధీనంలో పెట్టుకుని చుట్టూ ఫెన్సింగ్ వేసి అందులో అక్రమంగా కట్టడాలు చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. బాధితులు హర్ష కుమార్ ను కలిసి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనిపై హర్ష కుమార్ వెంటనే స్పందించి పేదలకు వెంటనే న్యాయం చేయాలని కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు. నిరుపేద దళితులకు న్యాయం జరగకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఒక వారం రోజుల్లో కంపెనీ యాజమాన్యం స్పందించకపోతే తానే స్వయంగా భూమిలోకి వచ్చి ఫెన్సింగ్ తొలగిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారా సురేష్, చోడిశెట్టి వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కృష్ణకు అంత్యక్రియలు పూర్తి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రకాశం జిల్లా గొందుపాలెం జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన చింతపల్లికి చెందిన వ్యాపారి కంచర్ల కృష్ణ (42) కు ఆదివారం అంత్యక్రియలు పూర్తయ్యాయి. మండల కేంద్రంలోని గ్రంథాలయం ప్రక్కన అల్పాహార దుకాణం నిర్వహిస్తున్న కృష్ణ మొక్కు తీర్చుకునేందుకు మూడు రోజుల క్రితం సొంత కారులో డ్రైవర్ అంకాబత్తుల స్వామితో కలిసి దైవదర్శనానికి శ్రీశైలం వెళ్లాడు. దర్శనం పూర్తి చేసుకుని గురువారం సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున డ్రైవర్ స్వామి వెనుక సీటులో నిద్రపోతుండగా కృష్ణ కారు డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో ఉదయం సుమారు ఆరేడు గంటల సమయంలో ప్రకాశం జిల్లా గొందుపాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన కృష్ణ సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. డ్రైవర్ స్వామి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యాపారి కృష్ణ మృతికి వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోగేశ్వరరావు, బేతాళుడు లతో పాటు చింతపల్లి వాసులు సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణ మృతదేహం ఆదివారం చింతపల్లి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి.

## సముద్ర స్నానాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రెండు రోజులుగా సముద్ర స్నానాలు చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో సముద్ర తీరాలకు తరలివచ్చారు. మండలం లోని పెంటకోట, గజపతి నగరం, వెంకటనగరం, రత్నయంపేట, పాల్మాన్ పేట సముద్ర తీర ప్రాంతాల్లో స్నానాలు చేసేందుకు వచ్చిన భక్తులతో సముద్ర తీరాలు కిటకిటలాడాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెరైన్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

## అనుమాస్పద స్థితిలో మృత దేహం

విశాలాంధ్ర - సాగర్ నగర్ : జీఎంసీ 8వ వార్డు పరిధిలో ఎండాడ గీతం కాలేజీ రోడ్డులో ఆదివారం ఉదయం సెయింట్ లూక్స్ కాలేజీ ఎదురుగా ఒక వ్యక్తి అనుమాన స్తుతిలో ఒళ్లంతా కాలిపోయి మృతి చెందాడు. ద్వారకా తిరుమల ఏసిపి రాంబాబు వివరాలు ప్రకారం ఎం..వి..పి కాలనీకి చెందిన సమతా కాలేజ్క ఎదురు రోడ్లో నివసిస్తున్న. ముసుగంటి. సుబ్రహ్మణ్యం అలియాస్(జానీ) అనే వ్యక్తి టాక్సీ నడుపుతుంటాడు ఆయనకు భార్య ఒక బాబు ఉన్నారు భార్య 5ఏళ్ల క్రితమే ఈయనకు విడాకులు ఇచ్చి తమ అమ్మగారింటికి వెళ్లిపోయింది అని అప్పటి నుంచి ముసిగంటి సుబ్రహ్మణ్యం అలియాస్( జానీ) ఒంటరిగా ఎంవిపిలో ఒక రూమ్‌లో అద్దికుంటున్నాడని అన్నారు శనివారం రాత్రిఎండాడ గీతం కాలేజీ రోడ్లో తన టాక్సీతో వచ్చి సెయింట్ లూక్స్ కాలేజీ ఎదురుగా ఆత్మహత్య చేసుకున్నట్లు లేదా ఎవరైనాచంపేశారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఏసిపి అన్నారు అందుకే ఆదివారం ఉదయంక్లూస్ టీం పరిశీలించారని ఆయన అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ కలప అడితిలో 7వ రోజుకు చేరిన నిరాహార దీక్ష

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలం ఎర్రంపేట లోని ప్రభుత్వ కలప అడితి ఎదురుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ నిరాహార దీక్షలు 7,వరోజుకు చేరుకున్నాయి. కలపడిపోలో ఏజెంట్లు గా పనిచేస్తున్న అజయ్ కుమార్, రామకృష్ణ, వరప్రసాద్ లు, అటవీ సిబ్బంది డిఆర్ఓ ,రేంజర్ అక్రమాలకు పాల్పడుతున్నారని, తమ లారీలకు పని కల్పించడం లేదని కలప, వెదురు పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్నారని అటవీ శాఖ ఉన్నతాధికారులు (సిసిఎఫ్, పిసిసి ఎఫ్) వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ లారీ యూనియన్ అసోసియేషన్ చేస్తున్న నిరాహార దీక్ష 7,వ రోజుకు చేరింది. ఈ కార్య క్రమం లో లారీ ఓనర్లు, కోట్ల సూర్య ప్రకాష్ తదితరులున్నారు.

# మన్యం బంద్ విజయవంతం

విశాలాంధ్ర - చింతూరు : ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించి ఆదివాసులకు వంద శాతం ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్ మూడుకు చట్ట బద్ధత కల్పించే వరకు పోరాటం ఆగదు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసులకు ఆదివాసి నిరుద్యోగులకు తీవ్ర నష్టం పరిచే ప్రభుత్వ విధానాలపై ఆది వాసులు ఐక్య పోరాటాలకు సిద్ధమై జీవో నెంబర్ ను అడుగు చట్టబద్ధత కల్పించే అంతవరకు ఏజెన్సీ ఆదివాసీ నిరుద్యోగుల 100% ఉద్యోగాలు కల్పించేటంత వరకు పోరాటానికి సిద్ధం కావాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, పులి సంతోష్, సిపిఎం జిల్లా నాయకులు సిసం సురేష్,పల్లపు వెంకట్ మడివి రాజు బంద్ లో పాల్గొన్న ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు మార్చి 10 మన్యం బంద్ ఏజెన్సీ ఆదివాసి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని మన్యం రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా మండల వ్యాప్తంగా చింతూరు సెంటర్ వద్ద ఉన్న వ్యాపార దుకాణాలు ప్రయాణ వాహనాలు, పెట్రోల్ బంకులు, హెూటల్స్ బంద్ నిర్వహించారు. బంద్ సందర్భంగా చింతూరు సెంటర్ వద్ద గిరిజన సంఘం నాయకులు, ఆదివాసి ఉద్యోగులు ఆదివాసి జనసేన తెలుగుదేశం ఆదివాసి నాయకులు ఏజెన్సీ మన్యం బందుకు మద్దతుగా చింతూరు నందు గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రదర్శన, నిర్వహించారు, ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్, సిపిఎం జిల్లా నాయ కులు, సిసం సురేష్, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని 100% ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్ మూడుకు చట్ట బద్ధత కల్పించాలని, 1/70, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి సంపూర్ణ అభివృద్ధి సాధించడానికి రాజ్యాంగబద్ధంగా ఉన్న హక్కులపై ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ద్వారా దాడి చేస్తున్నాయని అధికారంలోకి రావడం కోసం వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏడాది డీఎస్సీ ప్రకటించి ఇస్తానని, ఈనాడు దగాడిఎస్సీతో ఆదివాసి ప్రాంతాలలో ఉద్యోగాలు కల్పించాల్సినటు వంటి ప్రభుత్వం ఆదివాసీలను దగా చేసి కేవలం 38 పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం అన్యాయం అని 100% ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించడమే ఆదివాసీలకు సామాజిక న్యాయం జరిపించడం అని అన్నారు. చట్టాలు పటిష్టంగా అమలు కోసం ఆదివాసీలందరూ కదిలి రావాలని ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాలు దిగిరాక తప్పదని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో తుమ్మల ఎంపిటిసి రేఖ రాజ్ కుమార్, గిరిజన సంఘం నాయకులు దిలీప్, ముట్టం రాజయ్య, లెనిన్, శీలం తమ్మయ్య, పాండు నాగార్జున, కారం సుబ్బారావు, సాయి, కూర భీమయ్య, జనసేన మండల అధ్యక్షులు మడివి రాజు, తీగల రవి, తదితరులు పాల్గొన్నారు.

జి.మడుగుల : మండల కేంద్రంలో రాష్ట్ర మన్యం బంద్ కార్యక్రమానికి డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కో- కన్వీనర్ మత్స్యరస. నారాయణరాజు అధ్యక్షతన మండల తెలుగు యువత కార్యదర్శి లకే రామ కృష్ణ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతంలో నూటికి 100% ఉద్యోగ భద్రత ఉన్నప్పటికీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వలన గిరిజన నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల్ని కోల్పోతున్నారు. గిరిజన ప్రాంతంలో 95% గిరిజన లో ఉన్న వారికి 5% ఉద్యోగాలు కల్పించి మోసం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. గిరిజన ప్రాంతంలో ఐదు శాతం నివాసం ఉంటున్న నాన్ ట్రబుల్ వారికి 95% రిజర్వేషన్ ఉద్యోగాల్లో కల్పించి గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసింది. జీవో నెంబర్ 3 రివ్యూ పిటిషన్ వేసి ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఉద్యోగ నియామకల్లో గిరిజనులకు తీవ్రమైన మొండి వైఖరి చూపిస్తుంది. గత 30 సంవత్సరాలు నుండి జీవో నెంబర్ మూడు ద్వారా 19 శాఖలో 32 రకాల పోస్టులు గిరిజన వాసులచే నిర్వహించబడేది. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 కి సంబంధించి పునరుద్ధరణ చర్యలు చేపట్టకపోవడం వైసిపి ప్రభుత్వం గిరిజనులకు శాపంగా మారింది. గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, గిరిజన వాసులకు ఇంత అన్యాయం జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని డీఎస్సీ సాధన కమిటీ అభ్యర్థులు , ప్రజా సంఘాలు వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రభుత్వం బాధ్యత రాహిత్యం వల్ల నేడు జనరల్ 1025 పోస్టులు గిరిజన సంక్షేమ శాఖకు కేటాయిస్తే ఏజెన్సీ ప్రాంతానికి 517 టీచర్ ఖాళీలు గుర్తించి అందులో 38 టీచర్ పోస్టులు మాత్రమే ఎస్టీలకు కేటాయించి గిరిజన అభ్యర్థులకు అన్యాయం చేసింది ప్రభుత్వం. గిరిజన ప్రజానీకం నేడు రాష్ట్రా మన్యం బందులో గిరిజన ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని పిలుపునిచ్చారు .జీవో నెంబర్ 3కూ చట్టబద్ధత కల్పించి నూతన రెగ్యులేషన్ ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని, ఆదివాసీ మాతృభాష వాలంటీర్లను రెన్యువల్ చేయాలని వెంటనే ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ప్రత్యేక డిఎస్సి కి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డినెన్స్ జారీ చేయాలి . దగా డిఎస్సి వద్దు ఆదివాసి ప్రత్యేక డిఎస్సి కావాలి .ఏపీ ప్రభుత్వ పోర్టల్ వెబ్సైట్లో ఆదివాసి వాల్మీకి కొండ ధర తెగలను పునరుద్ధరణ చేయాలి . నాన్ షెడ్యూల్ 1500 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలి పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర మన్యం బందుకు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘాలు మద్దతు పలికారు. ఈ బందులో డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు వండ్లాబు గణేష్, చిన్న, రవి, సాగిన కోటి బాబు, కిడారి. బీమ్ బాబు , పాటి భీమ్ బాబు , కిముడు కళ్యాణం ,కొర్ర .సర్బు నాయుడు, ప్రసాద్ , వంతల విక్రమ్, రీమేలీ కొండబాబు , సోమేలి. రామరాజు గిరిజన నిరుద్యోగ యువత, తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు కేంద్రం రేఖ పల్లిజంక్షన్ లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏజెన్సీ మన్యం బంద్ విజయవంతమైంది. ఏజెన్సీలో ఉద్యోగాలు 100% ఆదివాసి గిరిజనులకే కేటాయించి జీవో 3కి చట్టబద్ధత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉదయం 5 గంటలు నుండే ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు రోడ్డు పై బైఠాయించి తక్షణం ఆర్డినెన్సు జారీ చేయాలని 100శాతం ఉద్యోగాలు ఆదివాసీ గిరిజనులే ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బంద్ కు టిడిపి సిపిఎం రైతు సంఘము ఏ ఎస్ పి సంఘాలు నాయకులు మద్దతు తెలిపారు. బంద్ తో అన్ని దుకాణాలు మూత పడ్డాయి .ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనం ప్రదీప్ కుమార్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోయం చినబాబు ఆదివాసీ నాయకులు పాయం రామారావు పాయం లక్ష్మణ్ సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు కుంజ నాగిరెడ్డి తుర్రం బాబురావు సర్పంచ్ వెట్టి లక్ష్మి వడ్లది రమేష్ హాజరత్ లక్ష్మణ్ ప్రకాష్ విశ్వనాథ్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి : అనంతగిరి ముఖద్వారం కాశీపట్నం, బొర్రా కేవ్స్, అనంతగిరి మండల కేంద్రం లో జరిగిన బంద్ మనకోసం మన భావితరాల కోసం భావితరాల కోసం జరిగినా మన్యం బంద్ విజయవంతంగా జరిగింది. అనంతగిరి మండల కేంద్రం బంద్ లో పాల్గొన్న అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ఇద్దరు కలిసి తోడు దొంగాలుగా గిరిజన చట్టాలను, హక్కులను,జి.ఓ లను కాలారాస్తూ ప్రత్యక్షంగాను పరోక్షంగాను రాజ్యాంగంలో ఉన్న గిరిజనుల హక్కులపై దాడి చేస్తున్నారు. 100% ఉద్యాగాలు స్థానిక గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేయాలినీజి ఓ నెంబర్ 3 ని పునరుద్ధరించాలినీ గిరిజన స్పెషల్ డిఎస్ నోటిఫికేషన్ ద్వారా పోస్ట్ లను భర్తీ చేయాలినీ ఆదివాసి మాతృభాష వాలంటీర్లను రెన్యువల్ చేసి కొనసాగించాలి అటవీ భూముల చట్ట సవరణను రద్దు చేయాలి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలిమనహక్కులు, మనచట్టాలను పటిష్టపరచాలి అన్యాక్రాంతమవుతున్న మన భవిష్యత్ ను కాపాడుకోవటం కోసం ఏజెన్సీ ప్రజానీకం పోరాటం చేయాలని

మనకోసంమనపిల్లల భవిష్యత్ కోసం జరిగిన పోరాటం లో యువకులు అధికంగా పాల్గొన్నారు. బొర్రా కేవ్స్ లో టూరిజం కార్మికులతో పాటు యువకులు పాల్గొని స్వచ్ఛందంగా కేవ్స్ ను బంద్ చెయడం జరిగింది. అనంతగిరి మండల కేంద్రం, కాశీపట్నం ముఖద్వారం వద్ద బందులు విజయవంతంగా జరిగాయి

ఈ కార్యక్రమంలో!! టోకురు సర్పంచ్ కిల్లో మోస్య అనంతగిరి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమెల నాగులు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి దేముడు వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, కాశీపట్నం ఏరియా సిపిఎం పార్టీ మండల నాయకులు కాకర సింగులు, మామిడి కృష్ణ,వంతల. బుద్రయ్యబొర్రా కేవ్స్ కార్మికులు పి.పొలు, రాము యువత మహిళా సంఘం నాయకురాలు దీసరి దేముడమ్మ, దీసరి శ్రావణికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మజ్జి అప్పలరాజు, రామన్నటిడిపి నాయకులు కిల్లో.రాజు, జన్ని.చిరంజీవిజనసేన అధ్యక్షుడు చిట్టం. మురళిగిరిజన సంఘం నాయకులు నరాజీ సురేష్ బాబు, దీసరి బుద్దురాజు ఎస్.ఎఫ్.ఐ నాయకులు శ్రీను, భీమరాజు నిరుద్యోగుల కన్వీనర్ బద్నాయిన్న చంటిబాబు రమేష్.చందర్ రావు,జర్ర గోవిండ్, గుజ్జెల త్రినాథ్, బాడం మద్దు, అప్పన్న, శిరగం అర్జున్, అరుణ, లక్ష్మి, మీనా అనంతగిరి ఎస్.ఐ కె.రాము గారి పర్యవేక్షణలో ఎ.ఎస్.ఐ రాజాం నాయుడు గారు సిబ్బంది ఉన్నారు. సామాన్య ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర → విశాఖపట్నం → అనకాపల్లి → అల్లూరి సీతారామరాజు



# మాతృభాష రక్షణే సూరి ప్రథమ ధ్యేయం : తెలుగుదండు ఆత్మీయ సమాలోచన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఎన్నికల ఎజెండాలో మాతృభాష రక్షణకే ప్రథమ ధ్యేయం అని సూరి పిలుపునిచ్చారని, ఇంత వరకు ఎవ్వరూ ఈ ఆలోచన చేయలేదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగు దండు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం విశాఖ పౌరగ్రంథాలయంలో "ఆత్మీయ సమాలోచనం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు పాల్గొని తెలుగుదండు వ్యవస్థాపకుడు పరవస్తు సూరి రాజకీయ అరంగేట్రానికి మద్దతు ప్రకటించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డి.వి.సూర్యారావు మాట్లాడుతూ.. ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ తన ఎన్నికల ఎజెండాలో తెలుగు భాషను కాపాడుతామని వ్రాయలేదని, అందుకే సూరి తన ఎన్నికల ఎజెండాలో మాతృభాష రక్షణకే ప్రథమ ప్రాధాన్యం కల్పించారని, మన రాష్ట్రంలో.. ప్రభుత్వ పాఠశాల లోలైనా, ప్రవేటు పాఠశాలలోలైనా.. ప్రాథమిక విద్యాబోధన కచ్చితంగా తెలుగుభాషలోనే జరగాలని, అప్పుడే మన మాతృభాష బతికి బట్టకడుతుందని దానికోసం మనమంతా కలసికట్టుగా కృషి చేయాలని గట్టిగా చెప్పారు. తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి మాట్లాడుతూ మాతృభాష రక్షణ కోసం పాలకుల చుట్టూ తిరిగి, విసిగిపోయి తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయ అరంగేట్రం చేయవలసి వచ్చిందని అన్నారు. తెలుగు భాషను కాపాడుకోవాలన్నా, ప్రత్యేక హోదా సాధించాలన్నా, స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టుకోవాలన్నా..పార్లమెంటులోనే పోరాడాలని, ప్రస్తుత రాజకీయ పార్టీలు ఆపనిచేసే స్థితిలో లేవు కాబట్టి ప్రజలే ఉద్యమించాలని అన్నారు. చర్చావేదికలో వక్తలుగా..ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కిరణ్ కుమార్, డా.ఆనంద్, రాజమన్నార్, భానుకుమార్, సాహితీవేత్తలు శేఖరమంత్రి ప్రభాకర్, శంకర్ నీలు, కొచ్చెర్ల సత్యనారాయణ, చిన సూర్యనారాయణ, కళాకారులు శివజ్యోతి, నవరసమూర్తి, ఇమంది ఈశ్వరరావు, మద్దూరి సుబ్రహ్మణ్యం, భాషాభిమానులు గిరిబాబు, టివి రమణ, లక్ష్మణమూర్తి, శివాజీ, రావి మోహన్, సురేశ్ తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు. కార్యక్రమానికి సమన్వయ కర్తగా ప్రముఖ హాస్య ప్రయోక్త వేముల భాస్కరాచారి వ్యవహరించారు.

# ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో గ్లకోమా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు పురస్కరించుకుని ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో ఆదివారం నగరం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విశాఖ హెల్త్ సిటీ జిఎంఆర్ వరలక్ష్మీ ప్రాంగణం దరి ఆ ఆసుపత్రి వైద్యులు బీచ్ రోడ్ లో ర్యాలీ ర్యాలీ ప్రారంభించిన అనంతరం ఆ ఆసుపత్రి ఆప్తమాలజిస్ట్ డాక్టర్ దివ్య దంగేటి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ ప్రచారాలు, చర్చలు, రోగుల పరస్పర కలయికలు నిర్వహించటం ద్వారా గ్లకోమాను ముందస్తుగా గుర్తించి నివారించుట గురించి ప్రజలకు అవగాహన కల్పించుటకు విశాఖ లోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల (ఎల్వీపీఈఐ) మార్చి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు పాటిస్తున్నట్టు తెలిపారు. గ్లకోమా అనేది కంటి ఒత్తిడి సంబంధిత దృష్టి లోపం కలిగించు వ్యాధి అని, కొన్ని రకాల వ్యాధులకు దీర్ఘకాలం పాటు స్టెరాయిడ్స్ వాడకం వలన కంటి లోపల ఒత్తిడి పెరిగి, దృష్టి లోపం నకు దారి తీస్తుందన్నారు. 2040 నాటికి గ్లాకోమా వ్యాధితో బాధపడేవారి సంఖ్య 76 మిలియన్ల నుండి 111.8 మిలియన్లకు పెరగవచ్చునని అంచనా ఉందన్నారు. ఈ ఏడాది వారోత్సవాలు "స్టెరాయిడ్ ప్రేరిత గ్లకోమా "అనే అంశం పైన దృష్టి సారిస్తున్నారన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల (ఎల్వీపీఈఐ) నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం 4062 మంది పిల్లలలో 2.2 శాతం మంది స్టెరాయిడ్ ప్రేరిత గ్లకోమా కలిగి ఉన్నట్లు, అలాంటి వారిలో 30 శాతం మంది అంధత్వంతో తమ దగ్గరకు వస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇలాటి పిల్లలు చాలామంది ప్రిస్క్రిప్షన్ లేకుండా లేదా సూచించిన కాలం కంటే ఎక్కువ కాలం పాటు స్టెరాయిడ్స్ ఉపయోగిస్తున్నారన్నారు. చుక్కల మందులు, ఆయింట్ మెంట్, ఇన్ హేలర్లు, మాత్రలు ఇంజక్షన్లు వగైరా వాడకం వలన నాన్-ఫార్మాసూటికల్ ఉత్పత్తులు వాడకంలో కూడ స్టెరాయిడ్స్ చేరిఉంటాయిన్నారు. గ్లకోమాను ముందస్తుగా గుర్తిస్తే అంధత్వం నివారించ వచ్చునని, స్టెరాయిడ్స్ ఉపయోగించు వారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా సమగ్ర కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## లంబసింగి చెరువుల వెనంలో సౌకర్యాల కల్పన

### అందుబాటులోకి వచ్చిన వ్యూపాయింట్, మరుగుదొడ్లు

విశాలాంధ్ర - చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్‌గా పేరొందిన లంబసింగికి సమీపంలోని చెరువుల వేనం పర్యాటక ప్రాంతంలో సందర్శకు లకు ఎట్టకేలకు వ్యూపాయింట్, మరుగు దొడ్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో పర్యాటకులకు ఇబ్బందులు తప్పనున్నాయి. ముగ్గురు ఐఏఎస్ అధి,కారుల కృషి ఫలితంగా అరకు ఎంపీ మాధవి నిధులతో వీటి (వ్యూపాయింట్, మరుగుదొడ్ల) నిర్మాణాలు చోటు చేసుకున్నాయి. లంబసింగికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఎత్తైన కొండపై చెరువులవేనం గ్రామం ఉంది. ఈ గ్రామంలో శీతాకాలం మంచు అందాలు ప్రకృతి ప్రేమికులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఉదయం ఐదు గంటల నుంచి మధ్యాహ్నం పద కొండు, 12గంటల వరకు పెద్ద లోయలో ఆకాశం, నేలను ఏకం చేసినట్టుగా మంచు మేఘాలు పరుచుకుని ఉంటాయి. శ్వేత వర్ణంలో పచ్చని అడవులను తాకుతూ పయనిస్తున్న మంచు మేఘాలు అలరిస్తాయి. ఈ చెరువులవేనం ప్రకృతి అందాలను తొలిసారిగా ఐదేళ్ల కిందట బాహ్య ప్రపంచానికి పరిచయం అయింది. - చెరువులవేనం గ్రామానికి రూ.80 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో రహదారి నిర్మాణం చేపట్టేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయిందనీ, వారం, పది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని గిరిజన సంక్షేమ శాఖ ఈఈడీ వీఆర్ ఎం.రాజు వెల్లడించారు. చెరువులవేనం అభివృద్ధికి స్థానిక నిరుద్యోగ యువతను భాగస్వాములను చేస్తూ ఐటీడీఏ పీవో అభిషేక్ కమిటీ ఏర్పాటు చేశారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభించిన కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కోలనీలో నూతనంగా 40 లక్షలు జీవీఎంసీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు ఆదివారం ప్రారంభించారు. వైసిపి నాయకులు అధికారులతో కలిసి ముమ్మన దేముడు కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి రోడ్లు డ్రైనేజీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనకాపల్లి సోషల్ మీడియా కన్వీనర్ కోరాడ చందు యాదవ్, గోకివాడ బుజ్జి, విజయేంద్ర కృష్ణ, చీర రాజు, కోలనీ ప్రతినిధులు రమణమూర్తి, లక్ష్మీనారాయణ, సత్య నారాయణ మూర్తి, మురళీకృష్ణ, రాజు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన నాలుగు కుటుంబాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల : మండలం లోని చింతలూరు గ్రామానికి చెందిన టిడిపి సానుభూతి పరులు వైసీపీలో చేరారు. నెమళ్ల తాతారావు, మెలిపాక కోటేశ్వరరావు, నాగశివ, ఈశ్వరరావు వీరు టిడిపి పార్టీలో సానుభూతి పరులుగా బలమైన సేవలందించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో చింతలూరు గ్రామ సర్పంచ్ కాళింగి కళ్యాణ్ రాజు, వైసీపీ పార్టీ నాయకులు శ్రీనివాసరావు అధ్వర్యంలో వైసీపీలో చేరగా వారికి వైసిపి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు వైసీపీలో చేరడం పై హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీతోనే మహిళ సాధికారత సాధ్యం

విశాలాంధ్ర - ఆనందపురం : వైయస్సార్సిపి తోనే మహిళ సాధికారత సాధ్యం శాసన సభ్యులు అవంతి వైయస్సార్ చేయూత నాలుగో విడతలో భాగంగా విడతలు ఆనందపురం మండలం వెల్లంకిలో ఆదివారం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీలో వైయస్సార్ చేయూత 4వ విడత నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వాలు లో మహిళలకు హామీలు ఇవ్వడం తప్పా చేసొంది ఏమీ లేదు వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ మహిళలకు పదవుల్లో రాజ్యాంగ హక్కులు ను పొందుపరుస్తూ వారికి పదవుల్లో సైతం 60 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని తెలిపారు ఆనందపురం మండలం లో 4వ విడతగా 8,77,12,500 కోట్లు రూ నేరుగా అక్కాచెల్లెళ్ళు ఖాతా లో నేరుగా జమ చేశామని తెలిపారు. మండలం లో 4,678 మంది లబ్దిదారులు కు గానూ 8కోట్ల77లక్షల12వేల5వందల రూ చెక్కును అవంతి చేతులు మీదుగా మహిళలు అక్కాచెల్లెళ్ళు కు అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ అంచనా విలువ 20.00 లక్షలు రూ నిదులతో వెల్లంకి పంచాయతీ లో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు ను అవంతి చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలనాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బోట్ట ధనలక్ష్మి, స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, మణి శంకర్ నాయుడు, బిఆర్‌బి నాయుడు, కాకర వెంకటరమణ, కోన శ్రీనివాసరావు కోర్రాయి సూరిబాబు, కార్యదర్శి బాబి పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలోని నే ల్తేరు కస్తూర్బా గాం ధీ విద్యాలయాల్లో (కేజీబీవీ) 2024-25 విద్యా సంవత్సరానికి 6, 11వ తరగతుల్లో ప్రవేశాలను నిర్వహిస్తున్నట్టు ఆనందపురం కేజీబీవీ ప్రత్యేక అధికారి చంద్రకళ తెలిపారు. వీటితో పాటు 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 11 వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనాథలు, బడి బయట చిన్నారు లు, డ్రాపౌట్స్ (బడి మానేసినవారు) పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) జీవిస్తున్న బాలికలు మాత్రమే ప్రవేశా ? . %https://apkgbv.apcfss%.వెబ్సైట్లో విద్యార్థినులు దరఖాస్తు చేసుకోగా పారదర్శక పరిశీలన అనంతరం ఎంపికైన వారి ఫోన్ నంబర్లకు మెసేజ్ రూపంలో సమాచారం అందిస్తామని తెలిపారు. ప్రవేశాల కోసం దరఖాస్తు చేసే విద్యార్థిని కుటుంబ ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.40లక్ష లలోపు ఉండాలని తెలిపారు.

## రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు హెచ్చరికల స్టిక్కర్లు

విశాలాంధ్ర - భీమిలి : విశాఖపట్నం సిటీ సిపి గారి ఆదేశాల మేరకు భీమిలి పోలీస్ స్టేషన్ పరి ధిలో తగరపువలస మార్కెట్లో పబ్లిక్ ను అవేర్నెస్ కలిగిస్తూ అందరికీ కనబడే విధంగా స్టిక్కర్లు అందించడం జరిగింది. మార్కెట్లో జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో జేబు దొంగతనాలు బ్యాగు కటింగ్ దొంగతనాలు వంటివి ఎక్కువగా జరుగుతూ ఉంటాయి కాబట్టి అటువంటి దొంగతనాలు జరగకుండా ప్రజలందరూ కూడా దొంగతనాలు బారిన పడకుండా ఉండడం కోసం అందరికీ విసబిలిటీగా కనిపించే విధంగా ఈ స్టిక్కర్స్ అనేది అంటించడం జరిగినది. మార్కెట్లోనే కాకుండా రద్దీగా ఉండే ప్రదేశాల్లో కూడా ఈ స్టిక్కర్స్ ని అంటించడం జరిగినది.

## రూ.84.40కోట్లతో పెద్దేరు జలాశయం

### ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర - వి.మాడుగుల : వేలాది ఎకరాల పంట పొలాలకు సంవృద్ధిగా సాగునీరు అందించేందుకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి ధారాళంగా తాగునీరు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని 84.40 కోట్ల నిధులతో పెద్దేరు జలాశయం ఆధునీకరణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ఆయకట్టు ఆధునీకరణ అనంతరం 19,969 ఎకరాలకు సాగునీటి సమస్య తీరనుందన్నారు. అదనంగా 4ఎల్(ఎ) మైనర్ కాలువలకు నిర్మాణ పనులను 9.12 కోట్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. తద్వారా సాగు నీరు ప్రవాహానికి మార్గం ఏర్పడనుంది. ఓమ్మలి జగన్నాధపురం గ్రామంలో 29.99 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ కొళాయిలు 40 వేల లీటర్ల మంచినీటి ట్యాంక్ ను ప్రారంభించారు. కింతలి వల్లాపురం గ్రామంలో 104.50 లక్షల జల్జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. ఒంటి మామిడిపాలెం గ్రామంలో 80 లక్షల జల్జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. ఓమ్మలి జగన్నాథపురం గ్రామంలో 14 లక్షల రూపాయిల నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని చిన్నారులచే మంత్రి ప్రారంబించి, కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీసిన అనంతరం చిన్నారులకు తినుబండారాలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కీముడు రమణమ్మ, ఎంపీపీ రాజారామ్, నీటి పారుదలశాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92 వ వార్డు గోపాలపట్నం పెట్రోల్ బంకు శ్రీ ఆంజనేయస్వామి గుడి ఎదురుగా ఉన్న గ్రౌండ్లో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు అధ్యక్షతనలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో 57, 52, 89, 90,91, 92 వార్డుల సంబంధిత వార్డుల పరిధిలో లబ్ధిదారులకు వన్ సెంట్ రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆరు వార్డులకు సంబంధించి సుమారు 7820 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశామని, పేదవారి సొంతింటి కల నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక లక్ష్యంగా పెట్టుకొని ఇళ్ల పట్టాలను అందజేయడం జరిగిందన్నారు. ఈరోజు మీకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు 10 లక్షల రూపాయల ఆస్తిని ఇవ్వడం జరిగిందని మరలా ఈ ఆస్తిని మీరు కాపాడుకోవాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారిని గెలిపించాలని, జగన్ ప్రభుత్వం మీది దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మీదేనని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ గారు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ గారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి గారు, జోనల్ కమిషనర్ హేమవతి గారు, ఏపీ డి శ్రీరామ్ గారు, 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, ఆళ్ల పైడిరాజు, 52వ వార్డు అధ్యక్షులు జియాని మారుతి, 52వ వార్డ్ అధ్యక్షులు అప్పలరాజు, 89 వ వార్డు అధ్యక్షులు అయితం శెట్టి గోపి, 90 వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, చుక్క ప్రసాద్ రెడ్డి, చుక్క పైడిరాజు రెడ్డి, కంపర కోటీశ్వరరావు, గొంతిన నాగరాజు, ఊటపల్లి గోవిందు, బండారు శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, అధ్యక్షులు ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలి

విశాలాంధ్ర - హుకుంపేట : ఏజెన్సీ లో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని, జీవో నంబర్ 3 పునరుద్ధ రణ చేయాలనీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోజరి గిన బంద్ విజయవంతం అయ్యింది. ఆదివారం తెల్లవారుజాము నుండి గిరిజన సంఘం నాయకులు రోడ్డుకి అడ్డంగా కర్రలు బల్లలు పెట్టి ఆందోళన చేపట్టారు. ద్విచక్ర వాహ నం సైతం నడపకుండా అడ్డుకున్నారు. వ్యాపారులు హొటల్లు స్వచ్ఛం దంగా బందుకు సహకరించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయ కులు మాట్లాడుతూ జీవో నంబర్ 3 ను సుప్రీంకోర్టు కొట్టి వేసి 3 సంవత్స రాలు అవుతున్న పునరుద్ధరణ కు వైసీపీ జగన్ ప్రభుత్వం, వైసీపీ 1 ఎంపీ, 7 గురు ఎస్టీ ఎమ్మెల్యేలు కృషి చేయలేదన్నారు.6100 టీచర్ పోస్టులు జనరల్ డీఎస్సి లో ప్రకటి స్తే,ఏజెన్సీ ప్రాంతంలో 517 టీచర్ పోస్టులకు గానూ, కేవలం ఎస్టీ అభ్యర్థులకు 38 కేటాయించి, గిరిజన నిరుద్యోగ యువత జీవితాలు బుగ్గి పాలు చేశారన్నారు. ఇకనైనా దగాడీ డీఎస్సీ వద్దనీ స్పెషల్ డీఎస్సీ ప్రక టించాలన్నారు. గిరిజనులకు స్పెష ల్ డీఎస్సీ ప్రకటించాలని లేకుంటే వైసీపీ పార్టీనీ వచ్చే ఎన్నికల్లో ఓడి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ ఎంపీ పీ సూడిపల్లి కొండలరావు,సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకురాలు సొంటేన హైమావతి, ఎంపీటీసీ కొమ్మ రమా, కొంతిలి సర్పంచ్ రేగం రమేష్,దండ కారణ్య జనతా పార్టీ అధ్యక్షుడు, తడిగిరి సర్పంచ్ పెనుమల రంజీత్ కుమార్,జనసేన నాయకులు పరదా ని సురేష్ కుమార్,గోండ్వాన దండక రణ్య ఆదివాసీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చుంచు రాజు,తీగలవలస మాజీ సర్పంచ్ పల్టసింగి కామేశ్వర రావు, సీపీఎం పార్టీ మండల కార్యద ర్శి,మెరకచింత మాజీ సర్పంచ్ వలసనైని లక్ష్మణ్ రావు,టీడీపీ మండల నాయకులు సీ హెచ్ శంకర్,నాగేశ్వరరావు, లక్ష్మణ్ రావు,ప్రత్యేక డీ ఎస్సీ సాధన కమిటీ నాయకులు గంజాయి గంగరాజు, రవిశంకర్,కుడెలి నూకరాజు పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం జనాలకు నరక యాతన

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు నరకయాతన చూపుతోందని జనసేన పార్టీ నాయకుడు గల్ల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ 88 వ వార్డు నరవ గ్రామంలో మురుగు నీరుని యదేచ్ఛగా వదిలేసి ప్రజలను రోగాల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. మురుగునీటి కోసం గతంలో నిర్మించిన కాలువకు ముగింపు లేకుండా మరో కాలువ తవ్వి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో మురుగునీరు ఎక్కడకక్కడ నిలిచిపోయి ప్రజలు రోగాలు పడుతున్నారని, చాలామంది డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నారని శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచార ఆర్భాటం కోసం వైసీపీ నాయకులు చెప్పినట్లుగా పనులు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడం దారుణమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు స్పందించి ముందుగా ఏర్పాటుచేసిన మురుగునీటి కాలువకు ముగింపు చేసి తర్వాత కొత్త పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## విజయవంతమైన ఆరోగ్య శిబిరం

### ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏపీఓ కావూరి చైతన్య




విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్, అమలాపురం, కోనసీమ జిల్లా వారి ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి చింతూరు ఐటీడీఏ పీవో కావూరు చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మారు మూల ప్రాంతాలలో మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ వారు హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని, ఈ క్యాంపు కి వచ్చిన రోగులకు ఉచిత రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు,కంటి పరీక్షలు,ఈ సిజి పరీక్షలు మరియు కావలసిన మందులు ఉచితంగాఇవ్వడం మంచి పరిణామమని,అదేవిధంగా ముందు ముందు మీ యొక్క సేవలు మా ప్రాంతం లో విరివిగా నిర్వహించాలని కోరినారు.ఈ హెల్త్ క్యాంపులో మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ తో పాటుగా కాంటినేన్టల్ హాస్పిటల్, టెక్ సోఫీ, ట్రోవిటి, మరియు గాయత్రి లాబ్స్ నుండి నిపుణులైన వైద్యులు పాల్గొనడం విశేషం. ఈ క్యాంపు నుద్దేశించి టెక్ సోఫి కంపెనీ ముఖ్య కార్యనిర్వహణాధికారి కళ్యాణ్ వర్మ మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంప్ లో 500 మంది చికిత్సలు పొందారు.డా. సురేష్, మెడికల్ ఆకాశంలోజిస్ట్, కాంటినంటల్ హాస్పిటల్ ఈ క్యాంపుకు వచ్చిన రోగులకు ఆరోగ్య అవగాహనా కార్యక్రమం నిరహించినారు. ప్రజలను సంప్రదించి ఇక్కడ పరిస్థితులను, అనారోగ్య సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ క్యాంప్‌లో డా.ఉదయ్ కుమార్ రెడ్డి, మెడికల్ ఆఫిసర్ పి హెచ్ సి-తులసిపాక డా, జగదీష్, డా.దివ్య, క్యాంపు మేనేజర్ సురేష్, కళ్యాణ్,కృష్ణ, సాయి, పిహెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దారకొండ వారపు సంత వెలవెల

విశాలాంధ్ర - సీలేరు : వివిద సమస్యల సాధన కోసం ఆదివారం తలపెట్టిన మన్యం బంద్ కారణంగా జీకేవీధి మండలం దారకొండ వారపు సంత వెలవెల బోయింది. బంద్ ఉందన్న కారణంగా కొనుగోలు దారులు ఎవరూ రాకపోవడంతో సంత ప్రాంత మంతా నిర్మానుషంగా దర్శనమిచ్చింది. దీంతో దూర ప్రాంతాల నుంచి వ్యాపారం చేసుకునే వారు నిరాశతో వెనుతిరిగారు.

# ఉద్యోగాలన్నీ స్థానిక గిరిజనులకే ఇవ్వాలి

విశాలాంధ్ర - గూడెం కొత్త వీధి : ఆదివాసి ప్రాంతంలో ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసులతోనే నియామకం చేయాలని, జీవో ఎమ్మెస్ నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయంగా జీవోను తీసుకొచ్చి ఆదివాసి షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాల నియామక చట్టం చేసి ఆదివాసి ప్రాంతంలో ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసులతోనే నియామకం చేపట్టాలని.. ఆదివాసీ హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయా లంటూ లిఆదివాసీ గిరిజన సంఘం,ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీలి పిలుపుమేరకు... లిరింతాడ మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన ఏజెన్సీ బంద్ గూడెం కొత్తవీధి మండలం, రింతాడ కూడలి 516 హైవే) వద్ద బంద్ నేపథ్యంలో వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూత పడ్డాయి. మన్యపుత్ర యువజన సంఘం సభ్యులు, స్థానిక ఆదివాసి నిరుద్యోగులు,ప్రజలు లిరింతాడ జంక్షన్ వద్ద 516 ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు సోమేశ్ కుమార్ మాట్లా డుతూలి వైసిపి ప్రభుత్వం ఆదివాసీ పక్షపాతి అంటూ నట్టేంట ముంచింది కాక ఆదివాసి ప్రాంతంలో ఉద్యోగాల నియామకం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారంగా విరుద్ధంగా ఉందని చెప్పి జీవో ఎమ్మెస్ నెంబర్ 3ని సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం అందరికీ తెలిసినదే.. దాని స్థానంలో వైసిపి రాష్ట్ర ప్రభుత్వంగానీ, ఆదివాసి ఎంపీ,ఎమ్మెల్యే, ప్రజ ప్రతినిధులు గాని ఎటువంటి జీవోను తీసుకోరాకపోవడంతో నేడు వివిధ ఉద్యోగాల భర్తీలో ఆదివాసిలకు పోస్టులు లేకపోవడంతో ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం...ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,అధికార పార్టీలో ఉన్న ఆదివాసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మౌనం వెనకాల ఆదివాసులకు శాపంగా మారనున్నది కావున రానున్న ఎన్నికల్లో వైసీపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని మా ఓటుతో సాగ నంపుతామని ఆదివాసీ నిరుద్యోగులు అందరి తరపున హెచ్చరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మన్యపుత్ర యువజన సంఘ సభ్యులు యస్ ప్రకాష్,యస్ మురళి,పి నాగార్జున, భానుప్రకాష్, వార్డు సభ్యులు జీ పాల్సు, వివిధ గ్రామాల నుంచి పార్టీలకు అతీతంగా వచ్చిన గ్రామస్తులు, యువత సురేష్, కృష్ణ,రామమూర్తి, ,స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : జీవో నెంబర్ 3, 1/ 70 చట్టం, గిరిజన హక్కుల చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని గిరిజన సంఘం ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన ఏజెన్సీ బంద్ మారేడుమిల్లి లో విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా గిరిజ సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయడం లేదని, సుప్రీంకోర్టు జీవో నెంబర్ 3 కొట్టి వేయడం వల్ల గిరిజనులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఏజెన్సీలో ఉద్యోగాలన్నీ గిరిజనులతో 100 శాతం నింపాలని డిమాండ్ చేశారు. ఉపాధి లేక వలస వెళుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 కోసం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1/70 చట్టం గిరిజన ప్రాంతంలో పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. బందు నేపద్యంలో వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. వాహన రాకపోకలు గంటలు తరబడి నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దూడ సువర్ణ కర్ణ కుమార్, గరిడే బాబురావు, దూడ ప్రమోద్, ప్రణీత్, కత్తుల రామిరెడ్డి, గిరిజన సంఘం నాయకులు వీకా రాజన్న దొర, బట్ట మంగిరెడ్డి, మల్లు రెడ్డి గిరిజన యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

చింతపల్లి : మన్యంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి, శత శాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలన్న నినాదంతో ఆదివాసి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం మన్యంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉద్యోగాలు 100% స్థానికులకు ఇవ్వాలంటూ ఉన్న డిమాండ్ మేరకు చేపట్టిన బందుకు విశేష స్పందన లభించింది. గిరి గ్రామాలలో దుకాణాలు మూసివేశారు. వివిధ వ్యాపార లావాదేవీలు నిలిచిపోయాయి. బంద్ సందర్భంగా ఆర్టీసీ బస్సులతో పాటు వివిధ ప్రయాణ వ్యవస్థలకు కూడా అంతరాయం కలిగింది. రవాణా వ్యవస్థ నామమాత్రంగా తిరిగాయి. వివిధ గ్రామాలలో జరిగే సంతలపై బంద్ ప్రభావం పడింది. గతంలో జీవో నెంబర్ 3 అప్పటి మంత్రి మణికుమారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి అమలు చేయడంతో ఏజెన్సీలోని ఉద్యోగాలన్నీ గిరిజనులకు మాత్రమే లభించే ఆస్కారం కలిగింది. ఇటీవల జీవో నెంబర్ 3 ని తొలగించడంతో గిరిజన నిరుద్యోగులకు శత శాతం ఉద్యోగాలు లభించే పరిస్థితి దూరమైంది. దీంతో తమ భవిష్యత్తుపై సందేహాలు ఏర్పడటంతో తిరిగి జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలని కోరుతూ ఆదివాసి సంఘాల పేరుతో బందుకు పిలుపునిచ్చారు. ఈ బంద్ కు అధికార బిజెపి, వైకాపాలు మినహా మిగిలిన అన్ని పార్టీలు, ఉద్యోగ సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపడంతో బంద్ ప్రశాంతంగా ముగిసింది.

రాజవొమ్మంగి : జీవో నెంబర్ 3,1/70 చట్టం, గిరిజన హక్కులు,చట్టాలు పటిష్టంగా అమలు చేయాలంటూ గిరిజన సంఘం,ఆదివాసీ జెఏసి ఆద్వర్యంలో ఆదివారం తలపెట్టిన ఏజెన్సీ బంద్ రాజవొమ్మంగిలో విజయవంతం అయ్యింది, బంద్ నేపథ్యంలో వర్తక,వాణిజ్య,వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూత పడ్డాయి,వాహన రాకపోకలు గంటలు తరబడి నిలిచిపోయాయి, గిరిజనులు రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద జాతీయ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు, గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని,జీవో నెంబర్ 3,ఏజెన్సీ లో ఉద్యోగాలు గిరిజనులతోనే నింపాలని బిగ్గరగా నినదించారు,ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, ఆదివాసి జేఏసీ నాయకులు కుంజం జగన్నాథం,కొండ్ల సూరిబాబు, పాండవుల సత్యనారాయణ, ప్రవీణ్, వజ్రపు అప్పారావు, గంపా నాగరాజు, తాము సూరిబాబు, ఈకా అచ్చిరాజు, ఈకా పెంటన్నదొర, రామకృష్ణ,బి రామకృష్ణ,సిపిఎం నాయకులు పొత్తూరి సత్యనారాయణ, జర్తా రాజు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ,సీఐటీయూ ప్రజా సంఘాల నాయకులు, జి నానాజి,జి రమేష్,ఎం రమేష్,రామరాజు,పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.